TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 230 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.17.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# ఇక ఆ సమయం అయిపోయింది



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'ఇప్పటిదాకా గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను చెప్పుకుంటూ వచ్చాం.. ఇంకా వాటి గురించే చెబుతూ కూర్చోలేం.. ఆ సమయం అయిపోయింది, అందువల్ల మన భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయాలపై దృష్టి సారించండి...అసెంబ్లీ కార్యకలాపాలు కొనసాగే సమయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడొద్దు.. ఒకవేళ మాట్లాడినా జాగ్రత్తగా మాట్లాడండి.. సభలో వాదోపవాదాలు చేస్తూ మీరే ప్రతిపక్షంలాగా వ్యవహరించొద్దు.. తద్వారా ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేయొద్దు...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు హితబోధ చేశారు.

సభలో మాట్లాడే అంశాలకు సంబంధించి ప్రభుత్వ విప్‌లు సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. చర్చలు పక్కదారి పట్టకుండా, సమయం వృధా కాకుండా సభను సమర్థవంతంగా నడిపేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లోని శాసనమండలి కాన్ఫరెన్సు హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశాన్ని నిర్వహించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ భేటీకి హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడో బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, భవిష్యత్ ప్రణాళికల గురించి గవర్నర్ ప్రసంగంలో విడమరిచి చెప్పామన్నారు. ఆ ప్రసంగం ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల హాజరు విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు. ఇతరత్రా కారణాలు చెప్పి గైర్హాజరు కావొద్దని హెచ్చరించారు. సభకు విధిగా హాజరవటం ద్వారా అనేక అంశాలపై అవగాహన, పట్టు సాధించాలని దిశా నిర్దేశం చేశారు. మహిళా శాసన సభ్యులకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుందని చెప్పారు. వారు చర్చల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించటం ద్వారా అక్కడి సమస్యలు, ప్రభుత్వ విధానాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నప్పుడు తమకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సీఎల్పీ నేతలుగా ఉన్న భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు సభకు రాకుండా అడ్డుకున్నారని వాపోయారు. అలాంటి కష్టాలన్నింటినీ దాటుకుంటూ తాము తిరిగి సభలోకి అడుగుపెట్టామని తెలిపారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని ముఖ్యమంత్రి తెలిపారు. అది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తుందని పేర్కొన్నారు. అందువల్ల వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ కొనసాగుతుందని వివరించారు. అందువల్ల ప్రజా సమస్యలపై దృష్టి కేంద్రీకరించి పని చేయాలని కోరారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని సూచించారు. 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

అలా వచ్చి.. ఇలా వెళ్తే కుదరదు...

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు అలా వచ్చి.. ఇలా వెళ్తామంటే కుదరదని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ రోజూ కచ్చితంగా మూడు పూటలా హాజరు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ మీద నెగెటివ్ మాట్లాడటానికే పరిమితం కాకుండా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఏకరువు పెట్టాలని చెప్పారు. ఉప ఎన్నికలు, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్.. ప్రభుత్వంపై కసితో ఉందని తెలిపారు.


ఈ నేపథ్యంలో అధికార పార్టీ తరపున సీరియస్‌గా ఉండి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కాగా సీఎల్పీ భేటీకి పలువురు ఎమ్మెల్యేలు గైర్హాజరవటం పట్ల సీఎం అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశానికి రాలేనంత బిజీగా ఉన్నారా? అంటూ ఆయన వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. రాబోయే ఎన్నికల్లో బీ–ఫారాలు ఇచ్చేటప్పుడు ఇలాంటి విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని హెచ్చరించారు.

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ రాసిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఢిల్లీలో జరగనుంది. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు మధ్యాహ్నం 1.30 గంటలకు ఆయన హస్తినకు బయల్దేరి వెళతారని సీఎంవో వర్గాలు తెలిపాయి.

టీపీసీసీ సమన్వయ కమిటీ ఏర్పాటు

కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయం కోసం ఏఐసీసీ.. టీపీసీసీ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎనిమిది మందితో కూడిన కమిటీని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ప్రకటించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, సీడబ్ల్యూసీ సభ్యులు దామోదర రాజనర్సింహ, వంశీచందర్ రెడ్డితోపాటు మీనాక్షి నటరాజన్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.




## నేడు 'ఫార్మర్ కిట్స్' పంపిణీ



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా 'ఫార్మర్ కిట్స్' పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం సచివాలయం నుంచి ప్రారంభించనున్నారు. దీంతోపాటు రైతు వేదికల్లో జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం కింద రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్టు వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన రైతులకు ఫార్మర్ కిట్లు అందజేస్తామని తెలిపారు. 61,125 మంది రైతులను 489 క్లస్టర్లలో, ప్రతి క్లస్టర్‌కు 125 మంది చొప్పున జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంలో ఎంపిక చేసి సేంద్రియ వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, గుర్తింపు కోసం ఈ కిట్‌లో క్లాత్ బ్యాగ్, క్షేత్ర దర్శిని డైరీ, గుర్తింపు కార్డు, ప్రత్యేక క్యాలెండర్, టోపీ, పెన్ను, చిన్న ప్యాకెట్ డైరీ వంటి వస్తువులను ఇస్తామని ఆయన తెలిపారు.

## నందిని సిధారెడ్డి తెలంగాణకే గర్వకారణం : కేటీఆర్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అత్యున్నత పురస్కారం లభించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి తన తరఫున , పార్టీ తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ వర్కర్ల నిర్బంధం దుర్మార్గం

అంబర్‌పేట:అమృత్ తెలంగాణ: ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ టీచర్లను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం దుర్మార్గమని, ఇది సభ్యసమాజానికి సిగ్గుచేటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. సోమవారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, కోశాధికారి మంగను పోలీసులు అరెస్టు చేసి అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి వారిని జాన్‌వెస్లీ పరామర్శించారు. పోలీస్ పై అధికారులతో మాట్లాడి వారిని విడిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ సిబ్బందికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి, దేశ భవిష్యత్తుకు మూలస్తంభం అయినప్పటికీ ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందనీ, అనేక విద్యాసంస్థల్లో భవనాలు, తరగతి గదులు, ల్యాబొరేటరీలు, లైబ్రరీలు, హాస్టళ్లు సరిపడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఉపాధ్యాయుల పోస్టులు భారీగా ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.8,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు.వాటిని బడ్జెట్‌లో చేర్చి తక్షణం బకాయిలు విడుదల చేయాలనీ, వీటిపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు ఈ బకాయిల వల్ల చదువులు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యను వ్యయంగా కాకుండా పెట్టుబడిగా భావించాలని వారు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలను బలోపేతం చేయడం ద్వారా అందరికీ నాణ్యమైన, సమానమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ప్రాథమిక అవసరాలైన వసతి, భోజనం, విద్యా సౌకర్యాలను ప్రభుత్వం బాధ్యతగా కల్పించాల్సి ఉండగా, వాటిని ఖరీదుగా మార్చడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత బడ్జెట్‌లో విద్యకు కేవలం 7.56 శాతం నిధులు మాత్రమే కేటాయించడంతో యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల కొరత, సిబ్బంది కొరత, హాస్టల్ సమస్యలు పెరిగిపోయాయని తెలిపారు.

## అసెంబ్లీ ఆవరణలో కొలువుదీరిన తెలంగాణ తల్లి



హైదరాబాద్ అమృత్ తెలంగాణ:అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన శాసన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శాసనసభ బడ్జెట్ సమావేశాల మొదటి రోజు ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...ఇది రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. అంతకుముందు అసెంబ్లీ ఆవరణలోని మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర నేతలు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దనసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగా పర్యావరణహిత రవాణా విధానం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పర్యావరణ హిత రవాణా వ్యవస్థను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. నెట్–జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ రెట్రోఫిట్‌మెంట్ సంస్థలతో రవాణా శాఖ సంప్రదింపులు ప్రారంభించింది.ఈ నేపథ్యంలో సోమవారం మూడు చక్రాల వాహనాల ఎలక్ట్రిక్ రెట్రోఫిట్‌మెంట్ సంస్థలతో ప్రత్యేకంగా రెండు సమావేశాలు జరిగాయి. తెలంగాణ రవాణా కమిషనర్ డా. కె. ఇలంబర్తి, రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ నేతృత్వంలో వీటిని నిర్వహించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ప్రస్తుతం నడుస్తున్న పెట్రోల్, డీజిల్ ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ కిట్లతో ఈవీ వాహరాలుగా మార్చేందుకు రూపొందించబోయే విధానంపై విస్తృతంగా చర్చించారు.

# మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలి:జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ ని సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ: స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సాత్నాల మండలంలోని సైద్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరాన్నీ, మేడిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్ వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులలో అందిస్తున్న వైద్య సేవలపై రోగులను, వైద్యులను వివరాలు కలెక్టర్ ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ డాక్టర్లు, కంటి వైద్యులు, ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్లు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులు సూచించిన సలహాలు పాటించాలని, అవసరమైన వారిని మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలిస్తామని తెలిపారు. గర్భిణీలు తప్పనిసరిగా ఐదవ నెలలో టిఫా స్కాన్ చేయించుకోవాలని సూచించారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువత కోసం మే 20వ తేదీన జిల్లా స్థాయిలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దాదాపు 5,000 నుండి 7,000 వరకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభంలో జీతాలు తక్కువగా ఉన్నప్పటికీ, కష్టపడి పని చేస్తే భవిష్యత్తులో మంచి వేతనాలు లభిస్తాయని యువతకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అనంతరం మేడిగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరాన్నీ కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మేడిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉమ–మహేష్ దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై ఇంటిని ప్రారంభించారు. మండలంలో మంజూరైన 33 ఇళ్లలో ఇప్పటికే 23 ఇళ్లు స్లాబ్ దశలో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే ఐదేళ్లలో ఇళ్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరవుతాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, తహసీల్దార్ రామారావు, ఇంచార్జి ఎంపీడీవో గంగాధర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ప్రతినిధులు శివ ప్రసాద్, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, వైద్య సిబ్బంది, ఇతర వైద్యులు, సిబ్బంది గ్రామస్తులు, రోగులు, తదితరులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలన్నారు. అర్జీల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, శాఖల వారీగా వాటిని సునిశితంగా సమీక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. ఈ వారం జరిగిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు, భూభారతి తదితర సమస్యలపైనే ప్రజల నుంచి ఎక్కువగా దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 85 వినతులు అందాయని పేర్కొన్నారు.

ఆయా అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ల ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే మాదక ద్రవ్యాల నిర్మూలన:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## జిల్లాలో గంజాయి నిర్మూలనకై ప్రత్యేక చర్యలు:జిల్ ఎస్పీ అఖిల్ మహాజన్



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ పక్కన ఎస్పీ అఖిల్ మహాజన్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గంజాయి సాగు, మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు పోలీస్ శాఖతో పాటు విద్యాశాఖ, రెవెన్యూ, ఆరోగ్య శాఖలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిచడం జరుగుతుందని, విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై చైతన్యం కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో పెయింటింగ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వెల్లడించారు. పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కాలు, ఇతర మాదక పదార్థాల విక్రయం జరగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని వివరించారు. గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించిన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అటువంటి రైతులకు ప్రభుత్వ పథకాలు అందకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జిల్లాను గంజాయి, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని వివరించారు. రైల్వే స్టేషన్లు, ప్రధాన రహదారుల ద్వారా గంజాయి రవాణా జరగకుండా పోలీస్ బృందాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మెడికల్ షాపుల్లో నిషేధిత డ్రగ్స్ విక్రయం, దుర్వినియోగం జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసైన వ్యక్తులకు డి–అడిక్షన్ సెంటర్లు, కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తున్నామని, గంజాయి సేవిస్తున్న వారిని యూరిన్ టెస్ట్ కిట్స్ ద్వారా పరీక్షల గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఐటిడిఏ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిపిఓ రమేష్, వైద్యోరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ హిమాశ్రీ, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, ఇతర విద్యా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాల అయిపోయేవరకు పాఠశాలకు రావద్దు.

## మెట్ పల్లిలో ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్య నిర్వాకం.

## పాఠశాల ప్రాంగణంలో హనుమాన్ స్వాముల ధర్నా

మెట్‌పల్లి అమృత్ తెలంగాణ మార్చి 16: మెట్ పల్లి పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి. మెట్‌పల్లి నిఖిల్ భారత్ స్కూల్ వద్ద హనుమాన్ స్వాముల ధర్నా. హనుమాన్ మాలలో ఉన్న ఐదుగురు విద్యార్థులను పాఠశాల లోపలికి అనుమతించని స్కూల్ యాజమాన్యం. పాఠశాల నియమ నిబంధనలు ఉన్నాయని చెప్పి విద్యార్థులను అడ్డుకున్న మేనేజ్‌మెంట్. 21 రోజులు పాఠశాలకు అనుమతించమని విద్యార్థులకు తెలిపిన యాజమాన్యం. లీవ్ లెటర్ రాయించుకున్న యాజమాన్యం.. ఈ ఘటనపై హనుమాన్ భక్తులు ఆగ్రహం వ్యక్తం. పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన హనుమాన్ దీక్షా స్వాములు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన భక్తులు. స్కూల్ వద్దకు భారీగా చేరుకుంటున్న హనుమాన్ స్వాములు. పాఠశాలకు చేరుకున్న పోలీసులు. ఉద్రిక్తతతను అదుపు చేసిన పోలీసులు.



# మెట్ పల్లి లో అంగన్వాడీ టీచర్ ల అరెస్ట్.




మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 26:పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్ లు హైదరాబాద్ లో ధర్నాకు వెళుతున్నారని సమాచారం మేరకు అక్కడికి వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ ఐన వారిలో దాదాపు 20మంది ఉన్నారు. గంగాలలక్ష్మి, విజయ,సుజాత, సుమలత,మదస్తు లక్ష్మి, మంగా,అనురాధ, చైత్ర, విజయలక్ష్మీ, రజినీ, రజిత, సఫియ,+. విజయ లక్ష్మీ, అమృత, వనజ, శ్రీదేవి, నజిమ. తదితరులు

# అదిలాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దావత్-ఏ-ఇఫ్తార్





ఇఫ్తార్ విందులో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసేఇఫ్తార్‌విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక ఎచీ+ూ గార్డెన్ లో 'దావత్–ఏ–ఇఫ్తార్, విందు' కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పండ్లను ఒకరికొకరు తినిపించున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్ ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయడం ఒక మంచి పరిణామమని, రాష్ట్ర ప్రభుత్వం తరపున అదిలాబాద్ నియోజకవర్గంలో 1500 కిట్లు, బోథ్ నియోజకవర్గంలో 750 కిట్లు పేదలకు పంపిణీ చేస్తున్నామని, అలాగే అన్ని మసీదు కమిటీలకు రంజాన్

పండుగ జరుపుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను వివరిస్తూ, బంగారిగూడలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.

అనంతరం పలువురికి గిఫ్ట్ ప్యాకెట్ కిట్ లను కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ ఇఫ్తార్ విందులో మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీమ్, ప్రజాప్రతినిధులు, మైనారిటీ సోదరులు, మత పెద్దలు, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సర్పంచ్ చంద్రకళ-కనకయ్య

మిరుదొడ్డి :అమృత్ తెలంగాణ: రుద్రారం గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఎంతో సౌహార్దపూర్వకంగా జరిగిందని ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ సోహెల్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్రమైన రమజాన్ నెలలో గ్రామ సర్పంచ్ ఇదరి చంద్రకళ కనకయ్య గారు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ముస్లిం సమాజానికి ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమాలో గ్రామంలో ఐక్యత, సోదరభావం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రమజాన్ నెల సహనం, దానం మరియు సేవాభావాన్ని నేర్పే పవిత్రమైన నెల అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ కి, ఉప సర్పంచ్ రమేష్ గౌడ్ గ్రామ వార్డ్ సభ్యులు దీపంపల్లి కనకయ్య పర్శరాములు గ్రామ ప్రముఖులు రాజేశ్వర్ రెడ్డి పడాల రాజు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రమజాన్ పవిత్ర నెలలో ఇఫ్తార్ విందు ద్వారా అన్ని వర్గాల ప్రజలు కలిసి సోదరభావంతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో మతభేదాలు లేకుండా అందరూ ఐక్యంగా జీవించాలి అని ఆమె తెలిపారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు ఖాసిమ్ జాఫర్ జైనుద్దీన్ అన్వర్ పాషా ఐజాస్ పాషా జల్లు అనర్ షాదుల్ సమీర్ అజీమ్ వాలియొద్దీన్ రహీం అన్వ?ర్ ఫజలే ఖదీర్ ఖాసీమ్ జాఫర్ హబీబ్ రుద్రారం గ్రామ ముస్లిం సోదరులు అందరు పాల్గొన్నారు.

# జగిత్యాల రాజకీయంలో పెను మార్పు!?

### మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి?
### కాంగ్రెస్‌కు గుడ్‌బై సంకేతాలు నిజమేనా
### ఈనెల 25న కేసీఆర్ లేదా కేటీఆర్ సమక్షంలో చేరిక!?



జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 16:జిల్లా రాజకీయాల్లో భారీ మార్పులకు దారితీసే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా కొనసాగిన మాజీ మంత్రి, సీనియర్ నేత టీ. జీవన్ రెడ్డి రాజకీయ ప్రయాణం కొత్త మలుపు తిరగబోతుందనే చర్చలు తీవ్రంగా సాగుతున్నాయి. వచ్చే మార్చి 25న బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశముందని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ వార్త ఒక్కటే జగిత్యాల రాజకీయాల్లో పెద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పరిణామాలు, ముఖ్యంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పార్టీ మార్పు, కాంగ్రెస్‌లో ఏర్పడిన అంతర్గత విభేదాలు... ఇవన్నీ ఇప్పుడు జీవన్ రెడ్డి నిర్ణయానికి కారణాలుగా చర్చకు వస్తున్నాయి.

సంజయ్ కుమార్ ఫిరాయింపుతో మొదలైన రాజకీయ ఉద్రిక్తత

2023 అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఈ పరిణామం కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. జగిత్యాలలో ఇప్పటికే బలమైన స్థాయిలో ఉన్న మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి వర్గానికి ఇది పెద్ద దెబ్బగా మారింది. సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పార్టీ అధిష్టానం అతనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జీవన్ రెడ్డి వర్గంలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. టిక్కెట్లు, స్థానిక సంస్థల పదవులు, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత... అన్నింటిలోనూ సంజయ్ కుమార్ వర్గానికే ఆధిక్యం లభించిందనే భావన జీవన్ రెడ్డి అనుచరుల్లో బలంగా వ్యక్తమైంది. ఇది క్రమంగా రాజకీయ విభేదాలకు దారి తీసింది.

మున్సిపల్ ఎన్నికలు... అసంతృప్తికి చివరి అంకం

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలు ఈ అసంతృప్తిని మరింత బహిర్గతం చేశాయి. జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో టిక్కెట్ల కేటాయింపులో సంజయ్ కుమార్ వర్గానికి అత్యధిక ప్రాధాన్యత లభించింది. ఇదే కాకుండా చైర్‌పర్సన్ పదవి కూడా సంజయ్ కుమార్ వర్గానికి వెళ్లడం జీవన్ రెడ్డి వర్గంలో తీవ్ర ఆవేదనకు కారణమైంది. పార్టీకి నాలుగు దశాబ్దాలుగా సేవలు అందించిన నేతకు ఇలాంటి పరిస్థితి ఎదురవడం అనుచరులను కలచివేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జీవన్ రెడ్డి పలుమార్లు పార్టీ హైకమాండ్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే సమస్యకు సరైన పరిష్కారం లభించకపోవడంతో ఆయన తన రాజకీయ భవిష్యత్‌పై పునరాలోచన ప్రారంభించినట్లు తెలుస్తోంది.

బీఆర్ఎస్‌తో చర్చలు... గులాబీ కండువా సంకేతాలు

రాజకీయ వర్గాల్లో వస్తున్న సమాచారం ప్రకారం జీవన్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఆయన చర్చలు జరిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశాలు తరువాత ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో కూడా చర్చలు జరిగాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ చర్చల అనంతరం జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరికకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. వచ్చే మార్చి 25న జగిత్యాల పట్టణంలోని బండారి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో భారీ సభ ఏర్పాటు చేసి, కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి చేరిక జరగనున్నట్లు స్థానిక నాయకులు చెబుతున్నారు.

సోషల్ మీడియాలో స్పష్టమైన సంకేతాలు

జీవన్ రెడ్డి అనుచరులు ఇప్పటికే సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చడం, గులాబీ రంగు పోస్టర్లు పెట్టడం వంటి చర్యలు ప్రారంభించారు. ఇది పార్టీ మార్పుకు స్పష్టమైన సంకేతంగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యువ కార్యకర్తలు బీఆర్ఎస్ జెండాలు, గులాబీ కండువాలతో ప్రచారం ప్రారంభించడంతో ఈ వార్తకు మరింత బలం చేకూరుతోంది.

న్యూస్ ఛానల్స్‌లో కూడా ఇదే చర్చ


ఈ పరిణామం ఇప్పటికే పలు టెలివిజన్ ఛానల్స్ మరియు యూట్యూబ్ మీడియాల్లో ప్రధాన చర్చగా మారింది. పలు తెలుగు టీవీ చానల్స్ ఇటీవల ప్రసారం చేసిన బ్రేకింగ్ న్యూస్‌లో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. కొన్ని వీడియోల్లో "కేసీఆర్ హామీతో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకోబోతున్నారు" అనే వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి.

నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ ప్రయాణం

టీ. జీవన్ రెడ్డి తెలంగాణ రాజకీయాల్లో అనుభవజ్ఞుడైన నాయకుడు. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జిల్లా రాజకీయాల్లో బలమైన నాయకుడిగా ఎదిగారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి...

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం
### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# రైతులు కూరగాయల పంటలు పండించాలి చాందటి గ్రామ సర్పంచ్ మంజుల అఖిలేష్



కూరగాయ గాయాల విత్తన ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న చాందటి గ్రామ సర్పంచ్ మంజుల అఖిలేష్ దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఉద్యానవన శాఖ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చాందా గ్రామపంచాయతీ కార్యాలయం నందు రైతులకు మినీ వెజిటేబుల్ కిట్స్ ని ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కూరగాయల సాగు పెంచాలని ఐదు రకాల కూరగాయల విత్తనాలు రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్మెంట్ ఎజూా శైలజ , గ్రామ సర్పంచ్ మంజూష అఖిలేష్ మాజీ ఎంపీటీసీ ఆరే శివన్న అగ్రికల్చర్ ాజూా ప్రసాద్ మరియు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జగిత్యాల 8వ వార్డులో విచిత్ర డ్రైనేజ్ నిర్మాణం



జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 16:పట్టణంలోని మున్సిపల్ 8వ వార్డు గోత్రాల కాలనీ లో డ్రైనేజ్ నిర్మాణంలో నిర్లక్ష్యం బయటపడింది. కల్వర్టు కిందుగా వెళ్లాల్సిన డ్రైనేజ్‌ను పైభాగంలో ఏర్పాటు చేయడంతో మురుగు నీరు కల్వర్టుపై నుంచి ప్రవహిస్తోంది. చెత్త అడ్డం పడితే మురుగు నిలిచిపోతూ దుర్వాసన, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. కలెక్టర్ కార్యాలయానికి సమీపంలోనే ఇలాంటి పనులు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ లను అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడతాయని వివరించారు. ఈ విత్తనాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ డాక్టర్ గోపి గారిని కలిసిన మాజీ మంత్రి జోగు రామన్న



మాజీ మంత్రి హరీష్ రావుకు రైతు కుటుంబాల పరిస్థితిని అందజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న దృశ్యం



రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కు రైతు సర్వే పాత్రలను అందజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా రైతుబంధును వెంటనే చెల్లించాలని అలాగే రుణమాఫీ అందజేయాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు... సోమవారం మాజీ మంత్రి హరీష్ రావును కలిసి ఆదిలాబాద్ రైతు కుటుంబాలతో సేకరించిన సంతకాలు పత్రాలను ఆయనకు అందజేశారు. అసెంబ్లీలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కోరారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ గోపి గారిని కలిసి వినతి పత్రంతో పాటు సంతకాల పత్రాలను అందజేశారు.. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి రైతు సమస్యలను పరిష్కరించాలని కోరారు.నియోజకవర్గంలో 59 వేల మంది రైతులకు మూడు దఫాలుగా రైతుబంధు అందలేదని అలాగే 17వేల మంది రుణమాఫీ కాలేదని విజ్ఞప్తి చేశారు,రైతు కుటుంబాలు తీవ్రగా నష్టపోతున్నారని పేర్కొన్నారు,..

# ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పన.



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ బైంసా పట్టణంలోని జిపిఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాస్త్రవేత్త బి. తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజల్లో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సింగిల్ యూసేజి ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన విద్యార్థులకు వివరించారు. సి.పి.సి.బి (CPCB) రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బయో–డిగ్రేడబుల్ (జీవ విచ్ఛిన్నం చెందే) సంచుల వివరాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం



ఆలేరు.అమృత్ తెలంగాణ: ఆలేరు మండల కేంద్రంలో అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు వ్యతిరేకంగా సోమవారం బస్టాండ్ చౌరస్తా వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అమెరికా అనేది పెద్దన్న పాత్ర పోషించి ప్రపంచం మీద దాడులు చేస్తూ సామ్రాజ్యవాదాన్ని విస్తరించడానికి ఇరాన్ పైన దౌర్జన్యంగా అనుబాంబుల పేరుతో దాడులను ఖండిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం తరపున ప్రధాని నరేంద్ర మోడీ మౌనం పాటించడం సరికాదని ట్రంపు విధానాలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, మండల నాయకులు కందుల మధు, గిరిపోయిన స్వామి, పొన్నబోయిన రవి పోతు ప్రవీణ్, తెడ్డు ఆంజనేయులు, యాట ఉపేందర్ ,గ్యారబుక్షపతి, పార్వతి ,సంపతి ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు సర్పంచ్ చర్యలు



మర్రిగూడ :అమృత్ తెలంగాణ: వేసవికాలం దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ అన్నారు.సోమవారం గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లారు. త్రాగు నీటితో పాటు,స్థానికంగా వచ్చే వాడుకునే నీటిని సైతం వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. నీటి వినియోగంలో గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నజీరా,వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

74 గంజాయి మొక్కలు స్వాధీనం.
ఇద్దరు నిందితులు అరెస్టు, రిమాండ్.
బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
జొన్న పంటలో అంతర పంటగా గంజాయి సాగు.
గంజాయి పండిస్తున్న వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు.
బోథ్ సిఐ డి గురుస్వామి
నిందితుల వివరాలు
1) కాంబ్లే ముకుందరావు (63) S/O కందు, చింతల్ బోరి గ్రామం, బోథ్ మండలం .
2) కనక మారుతి (28) S/O భూమన్న, ధర్మపురి గ్రామం, బజారత్నూర్ మండలం.

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ విశ్వసనీయ సమాచారం మేరకు జొన్న పంటలో అంతర పంటగా సాగు చేస్తున్న 74 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు.

వివరాలలో

సోనాల మండలం కేంద్రం నందు నిందితుడు కనక మారుతి రెండు మొక్కలతో ఉండగా బోత్ పోలీస్ సిబ్బంది పట్టుకుని విచారించడం జరిగిందని, విచారణలో కాంబ్లె ముకుందరావు వద్ద కొనుగోలు చేసినట్టు తెలిపాడం జరిగింది. ఈ సమాచారంతో ఆదివారం బోత్ మండలం చింతల్ బోరి గ్రామం నందు గల నిందితుడు కాంబ్లే ముకుందరావు 1.2 ఎకరాలలో ఉన్న పంట చేన్లో తనిఖీ చేయగా జొన్న పంటనందు అంతర పండగ గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి సాగు, సేవించడం, రవాణా చేయడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగు చేసిన వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న తెలియజేయాలని తెలిపారు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ



సహకరించాలని పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వ్యసనాల బారిన పడకుండా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోత్ ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం క్రీడా పోటీలు

ఆలేరు టౌన్ అమృత్ తెలంగాణ: నాలుగవ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం, మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు, ఆలేరు పట్టణంలో ఈ నెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోటీలకు 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించిన మూడో తరగతి (2025.2026)లో పూర్తి కాబోతున్న విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో బాలికలకు 80 సీట్లు, బాలురకు 80 సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ఈ ఎంపికలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని చెప్పారు. ఈ సెలెక్షన్ ప్రక్రియలో భాగంగా 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, హైట్, వెయిట్ వంటి బ్యాటరీ టెస్టుల ఆధారంగా ఎంపికలు నిర్వహిస్తారు. పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలేరు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసుధను (మొబైల్: 9000989671) ను సంప్రదించాలని కోరారు.

# బాధితుల సమస్యలు పరిష్కరించి పోలీసులపై నమ్మకం పెరిగేలా కృషి చేయాలి.

సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహణ.
బాధితుల ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు.
పోలీస్ ముఖ్య కార్యాలయంలో 32 మంది తమ సమస్యల పై ఫిర్యాదులు
అసాంఘిక కార్యకలాపాల పై 8712659973 నెంబర్ కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించండి.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరియు సుదూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ని సంప్రదించడం జరిగింది. యధావిధిగా ప్రతి సోమవారం ఆదిలాబాద్ పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చిన 32 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా నేరుగా విని, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పుడు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సందర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధులను నిర్వర్తిస్తుందని సూచించారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, కుటుంబ కలహాలు, భార్యాభర్తల సమస్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పాటు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీ గారికి నేరుగా సంప్రదించాలంటే, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలంటే 8712659973 కి వాట్సాప్ ద్వారా సమాచారం తెలియజేయవచ్చన్నారు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్స్టాగ్రామ్లో యాక్టివ్గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్స్టాగ్రామ్లో యాక్టివ్గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్లో కాఫీ లేదా వాటర్ గ్లాస్తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్గా, కాన్ఫిడెంట్గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?

మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్



డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.






# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com